
Biblical Foundations For Freedom
Releasing God's Life-changing Truth To A New Generation
ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయ
"ఆందోళనలను" అధిగమించుట
సమాధానము వెదుకుట - దేవుని కనుగొనుట
మంచితనం
వినయం
నీతి
శిష్యత్వం
క్షమ
విశ్వాసం
హృదయశుద్ధి
Rev. Paul Bucknell U.S.A.

# నీతిమత్వము

THE GODLY MAN

When God touches a man's life

దేవుడు

ఒక వ్యక్తిని తాకినప్పుడు అతడు

# దైవ జనుడు

## విషయసూచిక

"నీతిమత్వము" రాజీపడుట కాదు.

చిన్నది మాత్రమే

"నీతి" ని గూర్చిన క్లుప్త ధ్యానము

నీతి యుక్తమైన జీవితము మనం ఏలాగు జీవించగలము

చిన్న పాపమును సహించుట (ఉండనిచ్చుట)

శస్త్రచికిత్స బల్ల మీద

"నీతి" ని నిర్వచించుట

చారిత్రకమైన 3 పరిస్థితుల ద్వారా నీతిమత్వము యొక్క నిర్వచనములు కొలుచుట

మంచివారి సంగతేమిటి? వారు పరలోకమునకు వెళ్ళగలరా?

నీతి యొక్క మూడు విధానములు

సాక్ష్యములు

రచయిత :

రెవ. పాల్ బక్నెల్ USA

అనువాదకులు :

రెవ. జై బెంజిమన్

విజయనగరం

# “నీతిమత్త్వము” రాజీపడుట కాదు

*నీతి - " మనిషి జీవితాన్ని దేవుడు తాకినపుడు దైవభక్తుడు "*

"నీతి" అనే ఈ ధ్యానములో మనము నీతిగా ఉండుట మీద మాత్రమే దృష్టి పెట్టుట కాక నీతిగా జీవించకుండా ఉన్న పరిస్థితులను పరిశోధించుటపైననూ దృష్టి సారించడము జరిగినది. రాజీపడుట అనేది ఎల్లప్పుడు అధిక వెల చెల్లించవలసిందే. ఇక్కడ కొన్ని సవాలుతో కూడిన ఆలోచనలు 10 వెబ్ పేజీలలో మీరు చూడగలరు. మనము భూగోళమునందు వివిధ భాగములలో మనం జీవించుచున్నప్పటికీ, మన నాయకుడైన క్రీస్తువలెనే సమానమైన శోధనలను మనం ఎదుర్కొనుచున్నాము.

మనం "యౌవనేచ్ఛల నుండి పారిపొమ్ము" మరియు నీతిని వెంటాడుము అని చెపుతాము గాని మనలో చాలామందిమి ఈ దిశలో తడబడుచున్నాము.

**యౌవనేచ్ఛల నుండి పారిపొమ్ము**




మనము ఏ మార్గములో పరుగెత్తాలో ఎరుగకుంటిమి.

# "చిన్నది మాత్రమే"

"చిన్నది మాత్రమే ఏమీ ఫరవా లేదు"

మనమందరము ఈ 'కథనము' ను ఇంతకు ముందు వినిన వారమే. మరియు చాలా మంది దానినమ్మిన వారము. ఇది చాలా కాలం క్రిందట తోటలో సర్పము నుండి వచ్చిన మాటలను సరిపోలినదై ఉంది. సాతాను మెల్లగా అంటున్నాడు. తోటయొక్క ఏ చెట్టు నుండి మీరు తినకూడదా? ఏదేను తోటకు దేవుడు ఉంచిన నిర్దిష్టమైన స్థాయినుండి వారు రాజీ పడునట్లు చేయడమే వాడి గురి. దుష్టుడు దేవుని ప్రమాణములతోనే ఆడుకుంటూ దాని నుండే ఆదాము అవ్వల యొద్ద నుండి మంచిని మాధుర్యమును దేవుడు వెనుకకు తీసుకునేలాగ చేస్తాడు. 'చిన్నదే' అనే నమ్మకము వారిని బాధపరచలేదు. అయితే ఆదాము అవ్వలు ఫలము తిననందువలన తీర్పు వారి మీదకు ఆకస్మాత్తుగా వచ్చినపుడు వారి బాధ భరింపలేనంత ఆయెను.

మనం దేవుని యొక్క నీతి స్వాభావముతో ఆలోచించితే కొద్దిగా రాజీ పడడం అనేది చూడడానికి అంత ప్రాముఖ్యము లేని విషయమువలె కనిపించును. పై సంగతి విషయములో "దేవుని వ్యక్తిత్వం" మరియు ఉత్తమమైన దానిని ఆయన ధర్మశాస్త్రములో ఆయన మన ముందు ఉంచినట్లుగా చూడగలము. "రాజీపడడం" లో రెండు వైపుల నుండి అర్థమును తీసుకొనవలెను. మన జీవితాలలో అనేక విషయాలలో దేవుని చిత్తములోనికే అప్పగించుకొనునట్లు మనలో మనము అతిశయించుదుము. మన వ్యక్తిగత గురులను చేరుకొననట్లు మనము పూర్తిగా విషయమును తెలుసుకుని, సంపూర్ణ నిశ్చయత లేకుండునట్లుగా కొద్ది సమయమును మాత్రమే దేవునికిచ్చుచున్నాము. సంఖ్యలో చెప్పవలెనంటే దేవుని కార్యంలలో మనము 95% చేసి యుండవచ్చు. మన స్వచిత్తమునకు 5% మిగిలించుకొంటిమి. ఈ కొద్ది మొత్తము గుర్తింపు లేనంత చిన్నది. ఎందుచేతనంటే మన దృష్టి 95%తో ఉంచిన మన సమర్పణ యందు సంతోషపడుచున్నాము. మన పాక్షిక విధేయతా అతిశయము మిగిలిన కొంచెంలో విధేయత చూపలేని పాపమును కప్పివేయుచున్నది. నీతి జీవితమనేది 100% విధేయత అయి ఉంది.

మన మనస్సాక్షిలో ఈ ఆలోచనలు పొడచూపడం ప్రారంభించినపుడు, మీ అనుదిన శోధనల వార్తాహరుడు నుండి క్షమాపణలు చెప్పె స్థితి మీకు అందించబడునట్లు అక్కడ మీకు కనబడును. "ఎవడును సంపూర్ణుడు కాడు" అనే కొంత న్యాయ వ్యతిరేక కారణములను ఈ వంకర త్రోవలో మీకు నమ్మకము కలుగునట్లు పెడతాడు. 'ఈ కథనం' పూర్తిగా విధేయతలోనికి మార్పుచెందే అవసరము కలిగియుండే బాధ్యత నుండి తమ్మును తాము క్షమించుకొనునట్లుగా సత్యమును వక్రీకరిస్తుంది.

మనం దీనిని వినినపుడు మనం తప్పక చెప్పాలి 'ఓ! నేను దానిని నమ్ముదును! మనమంతా పాపులమే' మనము మన బైబిలు రుజువులతో కొనసాగిపోవచ్చు. 1 యోహా 1: 8-10 మనము సంపూర్ణులము కాము. మనమంతా పాపులమే అని నాలుగు బలమైన ఉపదేశములు ఇచ్చుచున్నవి.

1. **పాపము లేని వారము అని మనం పలికే ధైర్యము.** (8) "పాపములేని వారమని మనము చెప్పరాసిన యెడల, మనలను మనమే మోసపుచ్చుకొను చున్నాము. మరియు మన యందు సత్యము ఉండదు.
2. **ఒప్పుకోలు -** పాపము యొక్క నిజస్థితిని రుజువు పరచును. (9) " మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల"
3. **క్షమాపణ -** పాపము యొక్క నిజస్థితిని రుజువు పరచును. (9) "మన పాపములను క్షమించుటకు ఆయన నీతిమంతుడు"
4. **పాప స్వభావము మాకు లేదు. అని చెప్పే ధైర్యము మనకు లేదు..** (10) "మనము పాపము చేయలేదని చెప్పిన యెడల మనము ఆయనను అబద్ధకునిగా చేయుదును.

ఇది చెప్పిన తరువాత మనము ఇతర వ్యాఖ్యాన సత్యమును యోహాను చెప్పినదానితో కలుపుకోవలెను.

ఎందుకు యోహాను ఈ విషయములను బోధించుచున్నాడో మీకు తెలుసా? పెద్ద అయిన యోహాను తరువాతి వచనముతో ఈ సంగతులు చెప్పుచున్నాడు. ( "పాపము లేని వారమని చెప్పిన ఎడల")

ఈలాటి వచనములను వాడుకొని క్షమాపణలతో తమ్మును తాము కాచుకుంటున్నవారి చిన్న పాపములను హేతుబద్ధమైనవిగా చేయ ప్రయత్నించుచు వాటియందు నిలిచి యుందురు. ఈ విషయములన్నియు వ్రాయుటలోని యోహాను ఉద్దేశ్యము వారు ఎన్నటికిని పాపము చేయకూడదనేదే. మనలను మనము క్షమించేసుకోవడంలో జాగ్రత్త పడవలసిన అవసరత ఉంది. క్షమాపణలు మంచివిగానున్నట్లు కనబడునుగాని పూర్తిగా తప్పె యున్నది.

నీతిగా ఉండుటకు బలవంతపెట్టబడే బదులుగా "సంపూర్ణుడు ఎవడును లేడు" అనే ఆలోచనలతో గుట్టు చప్పుడుకాకుండా ఉంటే మంచిది అని వారు చాలా జాగ్రత్త అయిన కారణములను కలిగి ఉంటారు. "సంపూర్ణుడు ఒక్కడునూ లేడు గాని దేవుడు నన్ను పాపము చేయకూడదని అడుగుచున్నాడు. చివరి 5% పొరపాట్లు విడిచిపెట్టుట కష్టతరమైనది. ఇది నిజమేనని నీవు కనుగొనలేదా?

# "నీతి" ని గూర్చిన క్లుప్త ధ్యానము

"ఇప్పుడు" మన యొక్క చిన్నగా కుదవపెట్టుకునే జీవిత భాగాలను గూర్చి లేఖనాలు ఏమి బోధించుచున్నాయో కనుగొందాం. నీతి జీవితము గూర్చి క్రొ ని ఏమి చెప్పుచున్నది? పరిశోధన నాలుగు పోలిక కలిగిన మాటలు క్రింద జరిగింది. 'నీతి', 'భక్తిగల', ' పరిశుద్ధత' మరియు 'సంపూర్ణత'. వాటి పద ప్రయోగములులో చిన్న తేడా, కాని అవి అన్ని కలిసి దేవుని బోధనే ఖాయపరచుచున్నవి.

- నీతి మంతుడైనవాడు వాడు దేవుని నీతి సూత్రములు మీద జీవించును.
- దైవ జనుడైనవాడు మంచిదైన నీతి మార్గములలో తన జీవితమునడుపును.
- పరిశుద్ధుడైనవాడు దేవుని కొరకు ప్రత్యేకించబడి, దేవుని సన్నిధియందు జీవించి, దేవుని కార్యము చేయుటకు ప్రతిష్ఠించుకొనును.
- సంపూర్ణుడైన వాడు ఒక వ్యక్తియందు దేవుని కార్యము సంపూర్తి చేయుటయందు దృష్టి నిలుపును.

నీతి = దేవుని ప్రమాణము
దైవత్వం = దేవుని అభ్యాసము
పరిశుద్ధత = దేవుని ఆస్తి
సంపూర్ణత = దేవుని నిండు స్వభావము.

క్రిందనున్న కొన్ని వచనములు అన్నింటికి ప్రాతినిధ్యములై యున్నవి. వచనముల యొక్క సంపూర్ణ ఎన్నిక మీ ధ్యానమునకే అయివుంది. మేము క్రొని రిఫెరెన్సులను ఉద్దేశ్యపూర్వకముగానే ధ్యానము కొరకు సులువగునట్లు చేసితిమి. పాత నిబంధనల రిఫెరెన్సులు ఈ విధమైన ముగింపులను నిశ్చయపరుస్తాయి.

దేవుని ప్రజలు పిలువబడి, ఇప్పుడు ఈ భూమి మీద నీతి, పరిశుద్ధత, దైవభక్తి మరియు సంపూర్ణ జీవితము కలిగియుండుటకు ఆజ్ఞాపించబడియున్నారు.

| నీతి | భక్తి | పరిశుద్ధత | పరిపూర్ణత |
|---|---|---|---|
| లూకా 23 : 50<br>అరి మతయయి అను యూదుల పట్టణపు సభ్యుడును నీతిమంతుడును, మంచివాడైన యోసేపు అను ఒకడుండెను. | 1 తిమోతి 6 : 11<br>దైవజనుడా నీవైతే వీటిని విసర్జించి నీతిని, భక్తిని విశ్వాసమును. ప్రేమను, ఓర్పును సాత్వికమును సంపాదించు కొనుటకు ప్రయాసపడుము | 1 పేతురు 1 : 16<br>నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడి యున్నది | మత్తయి 5 : 48<br>మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు |
| హెబ్రీ 10 : 38<br>నా యెదుట నీతిమంతుడైన వాడు విశ్వాసమూలముగా జీవించును గాని అతడు వెనుక తీసిన యెడల అతని అత్మయందు నాకు సంతోష ముండదు. | 2 పేతురు 3 : 11<br>ఈ విధముగా అన్నియు లయమైన తరువాత వారు పరిశుద్ధతలోను, ప్రవర్తనలోను, భక్తితోను ఎంతో జగ్రత్తగావుండవలెను. | 2 పేతురు 3 : 11<br>ఈ విధముగా అన్నియు లయమైన తరువాత వారు పరిశుద్ధతలోను, ప్రవర్తనలోను, భక్తితోను జగ్రత్తగావుండవలెను. | యాకోబు 1 : 4<br>మీరు సంపూర్ణులును, అనునాంగులును, ఏ విషయములోనైను కొదవ లేనివారై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి. |

ఈ వచనముల నుండి దేవుడు తన ప్రజలను ఇప్పుడు నీతి, భక్తి, పరిశుద్ధత మరియు సంపూర్ణ జీవితములు జీవించుటకు పిలుచున్నాడని మనము గ్రహించగలము.. మనము రక్షింపబడి, దేవుని ప్రమాణములతో కూడిన సూత్రముల ప్రకారము జీవించుటకు పిలువబడితిమి. మనము ఏలాగు జీవించగలమో అనేది ప్రశ్న కావచ్చు?

# నీతి యుక్తమైన జీవితము మనం ఏలాగు జీవించగలము

యెషయా ప్రవక్త అనుభవము దైవభక్తిగల నీతి ప్రమాణములకు, దైవభక్తిగా నుండుటకు "రాజీపడుట" నుండి కొన్ని మెట్లు బోధించుటకు వాడుకొనెను. యెషయా 6 : 1-12 అది అతీతమైనందుచేత, ఆశక్తి కలిగించుటచేతను వాడుకొనలేదుగాని అపోస్తులుడైన పౌలువలె యెషయా యొక్క అనుభవము ఎక్కువ ప్రత్యేకతను సంతరించుకొని, ఉత్తేజపూరితముగా నుండి దాని వివరములతో మాదిరిగా నుండెను. ప్రతివారిలోను దేవుని అసంఖ్యాక కార్యములు ఒక్కసారి జరిగిన సంఘటన కంటే అనేక అనుభవము ద్వారా అన్ని వేళల అధికమగుచున్నవి.

1. రాజైన ఉజ్జీయా మృతి బొందిన సంవత్సరమున అత్యున్నతమైన సింహాసనమందు ప్రభువు అసీనుడైయుండగా నేను చూచితిని.
2. ఆయనకు పైగా సెరాపులు నిలిచియుండిరి.ఒక్కొక్కరికి ఆరేసి రెక్కలుండును. రెంటితో తన ముఖమును, రెంటితో తన కాళ్లను కప్పుకొనుచు, రెంటితో ఎగురుచుండెను.
3. వారు సైన్యములకు అధిపతియగు యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, సర్వలోకము ఆయన మహిమతో నిండి యున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయుచుండిరి.
4. వారి కంఠ స్వరముల వలన గడప కమ్ముల పునాదులు కదలుచు మందిరము ధూమము చేత నిండెను.
5. నేను - అయ్యో నేను అపవిత్రమైన పెదవులుగల వాడను; అపవిత్రమైన పెదవులుగల జనులమధ్యను నివసించువాడను. నేను నశించితిని; రాజును సైన్యములకు అధిపతియగు యెహోవాను నేను కనులారా చూచితినని కొంటిని.
6. అప్పుడు సెరాపులో నొకడు తాను బలిపీఠంమీద నుండి కారుతో తీసిన నిప్పును చేతపట్టుకొని నా యొద్దకు ఎగిరి వచ్చి నా నోటికి దాని తగిలించెను.
7. ఇది నీ నోటికి తగిలెను గనుక నీ పాపమునకు ప్రాయశ్చిత్త మాయెను. నీ దోషము తొలగి పోయెను.
8. అప్పుడు నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని అంతట నేను చిత్తగించుము "నేనున్నాను నన్ను పంపుము".
9. ఆయన - నీవు పోయి ఈ జనులతో ఇట్లనుము. మీరు నిత్యము వినుచుందురుగాని గ్రహింపకుందురు. నిత్యము చూచు చుందురు గాని తెలిసి కొనకుందురు.
10. వారు కన్నులతోచూచి, చెవులతో విని, హృదయముతో గ్రహించి, మనస్సు మార్చుకొని స్వస్థత పొందక పోవునట్లు ఈ జనుల హృదయము క్రొవ్వు చేసి వారి చెవులు మందపరచి కన్నులు మూయించుమని చెప్పెను.
11. ప్రభువా ఎన్నాళ్ల వరకని నేనడుగగా ఆయన - నివాసులు లేక పట్టణములును, మనుష్యులు లేక యిండ్లును పాడగు వరకును దేశము బొత్తిగా బీడగువరకును.
12. యెహోవా మనుష్యులను దూరముగా తీసికొని పోయినందున దేశములో నిర్జనమైన స్థలము విస్తారమగు వరకును అలాగున జరుగును.

## నీతి మంతుడుగా మారే విధానము

| మెట్టు | మూల వాక్యము | గుర్తించే అంశము |
|---|---|---|
| 1. దేవుని కలిసికొనుట యెహా 6 :1-4 | అత్యున్నతమ సింహాసనము మీద ప్రభువు ఆసీనుడైయుండుట చూచితిని (1) | దేవుని కలిసికొనుట మరియు ఆయన నీతి ప్రమాణము లతో పరిచయము కలిగియుండుట |
| 2 .కన్నులారా ఆయనను చూచుట యెష 6 : 5 | అయ్యో! నేను అపవిత్రమైన పెదవులుగలవా గలవాడను... నేను కన్నులారా చూచితినిను కొంటిని ( 5) | దేవుని నీతి ప్రమాణములును గూర్చిన జాగ్రత్త ఒకని సొంతపాపములను బయట పరచును. అతడు తన అవినీతిని గ్రహించి దేవుని తీర్పునుండి తన్నుకప్పుకొనుటకు వెదకును. |
| 3. శుద్ధీకరణ కనుగొనుట 6: 6-7 | అతడు దానితో నా నోటిని తాకెను. ఇదిగో ఇది నీ పెదవులను తాకెను గనుక నీదోష ములు తీసివేయబడును. పాపములు క్షమింపబడెను ( 7) | అతడు దేవుని యొక్క క్షమాపణ పరిష్కారము కనుగొనెను. |
| 4. దేవుని సేవకు ఆజ్ఞాపించబడెను యెష 6: 8-12 | నేను ఎవరిని పంపెదను..... ? యెష 6 : 8-9 | అతని విషయములో అతడు స్వేచ్ఛను దేవుని ఉద్దేశ్యముకై ఆశక్తితో ప్రతిస్పందించుటకు కోరిక కలిగినవాడై యుండెను. |

దీనికి భిన్నముగా ప్రజలు తమ పాపములు కప్పుకొన్నప్పుడు . ఎన్నడు మంచి సంగతులు జరిగినట్లుగా మనము చూడలేము. సామెతలు 28:13 చెప్పెను.

అతిక్రమములు దాచిపెట్టువాడు వర్ధిల్లడు : వాటిని ఒప్పుకొని విడిచిపెట్టినవాడు కనికరము పొందును. "సామె 28 : 13" ఒక వ్యక్తి తన జీవితములో చిన్న పాపమునైన దాచుకొన్నప్పుడు అతడు నీతిమంతుడు కాడు. అతడు దేవుని శిక్షావిధి క్రిందవుండును. మరియు ఆశీర్వదించబడకపోవును. చిన్న పాపములను దచుకొనే కొన్ని సంగతులు వైపు చుద్దాం. మనము ఏమి కనుగొనగలము ?

# చిన్న పాపమును సహించుట (ఉండనిచ్చుట)

దేవుడు సామెతలు 28 : 13లో చెప్పుచున్నాడు మనము పాపమును కప్పుకొనిన యెడల వర్ధిల్లము. చిన్న పాపమునైననూ దాచుకొనినచో మన జీవితములలో శ్రమకు కారణమగును.

"అతిక్రమములు దాచిపెట్టువాడు వర్ధిల్లడు: వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును:సామె 28:13

## కోపము

మనము కోపమును చిన్న పాపమే కదా అని సర్ధిచెప్పుకున్నట్లయితే, మన మెన్నటికిని కోపమనే పాపమును జయించే సాధ్యత లేకుండనే యుందుము. అ చిన్ని కోపమును ఉండ నిచ్చునట్లయిన, మన జీవితముల నుండి కోపమును బయటకు త్రోసివేయుటతే మనము ఓడిపోవుటకు కారణమగును. పౌలు విపులముగ మనకు చెప్పుచున్నాడు శ్రమ, హాని, రావడానికి ముందు కోపము త్వరగా బయటపడుతుంది.

కోపపడుడి గాని పాపము చేయకుడి. సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలచి యుండకూడదు. ఎఫెస్సి 4:26.

మనుష్యుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు. యాకో 1:20. వదిలించుకోలేని చిన్న కోపములను మనము పట్టుకొనివున్నంత కాలము, మన వివేచన జ్ఞానం, రక్షాత్మక పొరపాటుతో కప్పివేయబడుతుంది. మనము కోపమును కలిగియున్నట్లే కనీసము చూచుకోడానికి మనకు సాధ్యపడదు. చాలామంది కోపముతోనే వారిలోని కోపమును చూడలేక పోవుచున్నారు. వారుదాని నుండి బయట పడలేకపోవుచున్నారు. వారు పెద్దగా అరచి కోపపడుట అనేది పొరపాటే అని గ్రహించవచ్చు. అయితే వారి యొక్క ఆత్మలో పొరపాటు కాదు అని వారి కోపమునకు వారే తీర్పు తీర్చుకుంటున్నారు. ఇట్టి వాటి ద్వారా మనము దేవుని నీతిని నెరవేర్చగలము అని నమ్ముచున్నట్లయితే ఏలాగు మనము నీతి గల దైవజనులము కాగలము? మనము కాలేము. మనము దీనిని విడిచి పెట్టాలి.

## శరీరేచ్ఛలు



కలతల చేయబడి ఊటయు చెడిపోయిన బుగ్గయు, నీతిమంతుడు దృష్టునికి లోబడుటయు సమానము సామె 25: 26

చిన్న శరీరాశే ఏమి ఫరవలేదు అని మనము చెప్పినపుడు మనము మన భార్యలను ఎన్నటికి ప్రేమించుటకు సాధ్యపడదు. ఇది ఒకవేళ విపరీతమైన అతివాదంగా అనిపించవచ్చుగాని ఇది ఖచ్ఛితంగ స్పష్టపరచబడినదే. శరీరేఛ్ఛలు ప్రేమకు వ్యతిరేకం. మనము మన చిన్న శరీరేచ్ఛలను మనకున్నటువంటి పెద్ద శరీరేచ్ఛలను చేయకుండా చేసేవిగా ఉన్నందుచేత వాటిని మనం ఉంచుట కాదుగాని, ఒకప్పుడు మనకు కలిగిన వాటిని తెలివిగా మనము దాచిపెట్టి నందుచేతనే వాటిని ఉండనిచ్చుచున్నాము. చిన్న విషము నది అంతటిని పాడుచేయును.

"నీవు యౌవనేచ్ఛలనుండి పారి పొమ్ము, పతిత హృదయులై ప్రభువు నకు ప్రార్థన చేయువారితో కూడ నీతిని, విశ్వాసమును, ప్రేమను సమాధానములను వెంటాడుము" 2 తిమో 2:22

ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును. మత్తయి 5:28

దాని మోహమును ఉత్పత్తి చేసే మన యొక్క దుష్ట హృదయములను మనము నిరాకరించాలి. చిన్న అసభ్యత "అశ్లీలతను సహించడం అనేది మన హృదయం ఎంతో భయంకరమైన తప్పుచేస్తుంది. అది క్షమింపరానిది. మనము మన శరీరమును అపవిత్ర పరచుకున్నంత కాలం మనం మరింత ఎక్కువ భీతిని, శ్రమ కలిగించే పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుంది.

## చింత

మనము చిన్న చింతను ఫరవాలేదు అని అనుకున్నప్పుడు, మనము ఎన్నటికిని చింత యొక్క సమస్యను జయించలేము. మన చింతల నుండి వెనుతిరిగే ముందు దేవుడు మన చింతలను ఏలాగు ఊహిస్తున్నాడో మనము చూడాలి. చింతించుచున్నట్లుగా మనలను మనము చూచుకున్నప్పుడు మనము దేవునిని ఆశ్రయించలేదు. అని గుర్తించాలి. సాధారణంగా డబ్బు మొదలైనటువంటి ఇతర విషయాలు మీద ఆదారపడి, సహకరించే పాపము ఉంటుంది. అప్పుడు మనము మన పాపములను ఒప్పుకొననవసరతవుంది. మనలను కడుగు కొనుటకు ఆయన సహాయముకై మొఱ్ఱపెట్టవలసిన అవసరతవుంది.

"దేనిని గూర్చియు చింతపడకుడి ప్రతివిషములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతాజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి " ఫిలిప్పీ 4 : 6

" నేను నీతో చెప్పియున్నాను నీకు తోడైయున్నాను. భయపడకుము. నేను నీ దేవుడనైయున్నాను. దిగులు పడకుము. నేను నిన్ను బలపరతును. నీకు సహాయము చేయువాడను నేనే. నీతియను నా దక్షిణ హస్తముతో నిన్ను అదుకొందును" యెషా 41:10

సంగ్రహము : "రాజీపడడము" అనేది యల్లప్పుడు చిన్న పాపములను సహించుటకు నడుపును. దేవుడు నీతిగలవాడు కావున చిన్న పాపములను కూడా మనలో ఉంచవీలులేదు. మనము పట్టుకొనిన పాపములు అవి ఎన్ని అనేది కాదు. అవి యల్లప్పుడు మన హృదయముల మీద అపవిత్రతను కనుపరచును. మనం పాపములను దాచి పెట్టడమనేది ఎప్పుడూ ఇతర కష్టములకు కారణమగును.

ఈ కారణముల బట్టి ఒక వ్యక్తి ఏదైనా పొరపాటు చేసినట్లయిన ఒప్పుకొను వీలగునట్లు ఈ సలహో సమాచారమును మనము గ్రహించుటకు దిగిరావాలి. అతడు చిన్న పాపమే కదా అని సరిపెట్టుకుంటున్నాడో ఏమో పరిశోధించవలసిన అవసరముంది.

## గమనించదగిన పురోగతి

తరచూ కోపము, శరీరేచ్ఛ లేక చింత అంతయు దేవునికి వ్యతిరేకముగా ఉన్నవి అనే గమనించదగిన పురోగతి స్థాయికి చేరుకునేటప్పటికి ఆయన ముందర "మనం ఒప్పుకోవడంలో వెనుకబడి పరిస్థితి పాడైపోతుంది."

చిన్న పాపమును సహించడము రాజీపడడము అనే ఇతర పరిస్థితుల వద్ద కొద్దిగా పరిశోధన చేద్దాం. నీవు ఆశ్చర్యంగా చూస్తావు. అదేమంటే నీ చెడు హృదయము అనే ఊటంతటికి ప్రాణం ఈ చిన్న వేరు నుండి వుంది. ఇది భయంకరమైన పరిస్థితి.7

# శస్త్రచికిత్స బల్ల మీద

రాజీపడడము అనేది ప్రతి సమయములోను నీతిమత్వముకై దేవుని పిలుపును మనము అతిక్రమించునట్లుగా ఉంటున్నది. మనము రాజీపడుట వదిలిపెట్టుటలో చాలా కారణములు ఉన్నాయి.

- ❖ మనము దేవుని వాక్యములను ధృడముగా ధ్యానము చేసి దేవుడు కోరేటట్లు జీవితం జీవించుటలో ఓడిపోతిమి. రాజైన యోషీయా వాక్యమును చదివిన వెంటనే దేవుని వాక్యము నుండి తన దేశప్రజలు ఎంత దూరం పోయారో గ్రహించాడు.
- ❖ మనము ఆత్మలేని ప్రసంగీకులను కలిగయున్నాము. వారు నీతిలో వారిని తర్ఫీదు చేయుటకంటే ప్రేక్షకులను సంపాదించుచున్నారు. వారు మనము వినుటకు కావలసినన్ని అనేక రాజకీయాలు వంటివి చెప్పుచున్నారు. ఇది మీ పిల్లలను గాయపరచుకొనవద్దు అని చెప్పినట్లుగా వుందిగాని, రద్దీగా ఉన్న వీధి నుండి ప్రక్కకు తొలగే ఖచ్ఛితమైన నియమాలు ఇచ్చేది కాదు.
- ❖ మనము వెన్నెముక కలిగిలేము. లేఖనములకు సంపూర్తిగా సమర్పించుకొనుట దూరమయింది. ఎప్పుడోగా అన్నట్లు పరిస్థితి మారింది.
- ❖ మనము స్వంత ఉద్దేశ్యములను ప్రేమించుచున్నాము. దేవుడు తన వాక్యములో చెప్పేదానికంటే సంబంధిత నియమాలు కంటే మన స్వంత తీర్పులు నిర్ణయాలు చాలా విలువైనవిగా పట్టుకున్నాము. మనలను మనమే ఆరాధించుకొను చున్నాము.
- ❖ మనము తిరుగుబాటుదారులము మనకు దేవుడు తరచు ఏమి చెప్పుచున్నాడో తెలుసునుగాని వేరొకదానిని చేయుటకు ఎంచుకుంటున్నాము.

### ఒకని వివాహములో చిన్న శరీరేచ్ఛయొక్క సమస్యలు


| శరీరేచ్ఛ యొక్క సమస్యలు | చిన్న శరీరేచ్ఛ యొక్క పరిస్థితులు |
|---|---|
| నేను నా భార్యను పోషించను (ప్రియమైనదిగా ఎంచను) | నా భ్యార్య ప్రత్యేకమైనదిగా ఎంచను మరియు సరియైన వస్త్రములు లేకుండుటతో ప్రారంభించి, ఇంటి మీద తక్కువ శ్రద్ధ చూపించడం మొదలగునవి. |
| నా భార్యతో యింటివద్ద ఉండుట కంటే నేను వివిధ పరిస్థితులలో ఉంటాను. | నేను యింటికి మరియు భార్య పిల్లలతో సంబంధాలకు కట్టుబడి లేను. స్నేహితుల తోను, ఆటలతోను, కార్లతోను మొదలగు వాటితోనే ఉంటాను. |
| నా భార్య నన్ను తృప్తిపరచలేదు అంటాను | నా శరీరములోను, మనస్సులోను తప్పుడు ప్రయోగముకై ప్రారంభిస్తాను. |
| సూత్రములు కంటే భావాలు వలన జీవిస్తాను | విధేయతకు సాధ్యతను ఇచ్చే క్రమశిక్షణను పోగొట్టుకొంటిని. దేవుని కొరకు గొప్ప కార్యములు సాధించుట, "నిశ్చయత" ఆనవాలును పోగొట్టుకొంటిని. |
| నేను దేవుని మీదనే స్వార్థము చూపిస్తాను | దేవుడే నన్ను క్రమ పరచుకుంటాడు. |
| అబద్ధ జీవితం జీవించుటకు ఇష్టపడుచున్నాను | భార్యతో,కుటుంబ సభ్యుల సంబంధాలు అతీతంగాను, చికాకుగాను ఉన్నవి. |
| దేవుని మార్గముల శ్రేష్ఠతను అనుమానించుచున్నాను | ఆత్మీయ విషయాలుతో శ్రద్ధలేదు కావున ఇంటివద్ద ఆత్మీయ నాయకత్వము లేదు లేక ( సంఘములో లేదు) |
| నా శరీరేచ్ఛయొక్క పరిస్థితుల పట్ల నాకు భయం లేదు | నా శరీరేచ్ఛ సమస్య అధికమవుతుంది. వివాహము అదనముగా భయపెట్టుటకే అన్నట్టుంది. |

ప్రేమ యొక్క ఆచరణను "నీతి" నియంత్రించనట్లయితే దానర్థం అది ఏరకమైన రాజీ అయిననూ దేవునికి మనిషికి మనంచేసే పనులలో ఓటమి చెందిన వారముగా చేయను. మనము చిన్న శరీరేచ్ఛను సహించినట్లయితే, మనము మన భార్యలను ప్రేమించుచున్నాము అని తేలికగా చెప్పలేము. మనము పూర్తి పవిత్రత కొరకు ప్రయాసపడాలి.

# నీతిని నిర్వచించుట

**దైవభక్తిగలవాడే నీతి కలిగినవాడు**

**ఏలాగైననూ "నీతి" అనే పదము అంత సులువుగా అర్థము కాదు**




మనము చెవుతాము లేఖనములు నీతికైన (ఉపదేశము) సలహాల నిచ్చుటలో ఉపయోగమని కాని, నీతిని గూర్చి నిర్వచించమని అడిగినట్లయిన మనము దానిని సరియైన విధముగా చేయుట అంత సులువుగా సాధ్యంగా కనపడదు.



"దైవ జనుడా, నీవైతే వీటిని విసర్జించి, నీతిని,భక్తిని, విశ్వాసమును, ప్రేమను, ఓర్పును, సాత్వీకమును సంపాదించుకొనుటకు ప్రయాసపడుము" 1 తిమోతి 6 : 11.

"నీవు యౌవనేచ్ఛలనుండి పారి పొమ్ము, పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితోకూడా నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము" 2 తిమో 2:22

దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది" 2 తిమో 3 : 16

'నీతి' అనే పదము మనకు గ్రహించే విధానము సరిగ్గా లేకపోవుటమే కారణము, బైబిలులో సాధారణముగా ఆ మాటను వాడకపోవుట చేతకాదు. బైబిలులో నీతి అనే పదం, నీతి మత్వము అనే పదం 600 సార్లు కంటే ఎక్కువగా వాడబడినది. అయితే ఎక్కడ ఈ గందరగోళం? రెండు కారణాలు :

1. **మామూలు పదంకాదు :**

   నీతి అనే ఈ పదం దాని అర్థం అంతగా ప్రఖ్యాతి కలిగినది కాకపోవుటచేత ఇది వాడబడుటలేదు. దాని సమానార్థమైన నానార్థములు, వాస్తవము, పవిత్రత, నైతికత, సద్గుణము, "నిష్ఠ" వంటివి. మన తరములో నీతి అనే సందార్భాలవైపు ప్రత్యేక ఆకర్షణ ఇవ్వలేకుండా ఉన్నవి. మన వార్తా పత్రికలులో, నెల పత్రికలలో ఈ పదములను మనము ఎన్నిసార్లు కలిసికొనలేదు? అంతకంటే ఎక్కువ సార్లు ఈ పదము వినినవాడు క్రైస్తవులలో నుండి ఒక్కడు పైకి వచ్చుట కనబడుచుండును. మనం దీనిని గూర్చి ఆలోచించక పోయినంత మాత్రం చేత, దీనిని గూర్చి మాట్లాడకుండా ఉండుట సాధ్యమా?

2. **అనువాద ఇబ్బంది :**

   ఒక విధంగా ఈ పదం యొక్క తర్జుమా సులువే నీతి యొక్క ఒక్క మూల పదమే బైబిలులో వాడబడినది. పాత నిబంధనలో హీబ్రూ పదం సడక్(SADAK) వాడబడింది. క్రొత్త నిబంధనలో డైకాయ్‌సునే అనే గ్రీకు పదం వాడబడినది. సెప్టువజెంట్ పాత నిబంధనల యొక్క గ్రీకు తర్జుమా క్రమముగా హీబ్రూ పదం సడక్ కొరకు గ్రీకు పదంనే వాడిరి. అది మన సంస్కృతిలో ఎంత మాత్రమును సాధారణంగా తేలికగా వాడుటలేదు.



# చారిత్రక మైన 3 పరిస్థితుల ద్వారా 'నీతిమత్వము' యొక్క నిర్వచనమును కొలుచుట

## ఎక్కడ సమస్య వుంది ?

ఆంగ్లభాషా పదము నీతిమత్వము యొక్క అసలు సిసలైన భాషల పూర్తి సారము పట్టుకొనక పోవటమే అసలు సమస్య. ప్రధానంగా నీతికి అర్థము దేవుని ప్రమాణము మీద ఆధారపడి తప్పు ఒప్పు నియమానికి తల వొగ్గడమే. ఇంగ్లీషు భాషలో న్యాయపరమైన విషయాలలో నీతియైన నీతిమంతుడైన వంటి అర్థమిచ్చు పదములకు వేరు వేరు పదములు అవసరము. ఏదేమైనను అసలు పదము "నీతిమంతునిగ చేయుటకు" న్యాయపరమైన అర్థమిచ్చు, నీతియైన పూర్తి న్యాయము ఈ పదములు అవసరము.

న్యాయము అనే పదముకు ప్రత్యేక పదము లేదు. బైబిలులో చూడండి. ఎప్పుడు నీవు న్యాయము లేక న్యాయమైన అనే పదము కనుగొంటావో, నీతిగ చేయు లేక నీతి మత్వము అనే అర్థమిచ్చునదై చాలాసార్లు అధికంగా వచ్చును..

అనేకమైన మన సాంఘీక సమస్యలు చూచుటకు ఈ పదము నుండే అసలు సమస్య ప్రారంభం. న్యాయము అను మాట నుండి వేరుగా నీతిమత్వము అన్నమాట వుంది. మనిషి దేవునికి వేరుగా నుండి సూత్రములు ధర్మములు మాట్లాడుటకు ఇష్టపడుట చూస్తాము. చెడుగును అన్ని చోట్ల ఉంచుటకు న్యాయమును, చట్టమును ఉపయోగించుట అధికముగా కనబడుచున్న స్థితి. ఇది మన దినములలో శాసనములను మార్చవలెననే పలుకుట మరియు వేదములను అసహ్యంచుకొనుట తరువాత సాక్ష్యములుగా నుండిన అసలు నేరములకంటే ప్రజలను తీర్పుతీర్చుటకు ప్రోత్సహించడం జరుగుతుంది.

| | |
|---|---|
| **అసలు**<br>నీతి మంతుని చేయు న్యాయము | దేవుని విధానములో ఒక వ్యక్తిలో న్యాయము వేరు తన్నినపుడు అపుడు దేవుని ప్రేమ విదానములు వురికొల్పబడి భూమి మీదికి మోసికొనిపోబడతాయి. |
| **ఆధునిక సమస్య**<br><br> | ఆధునిక సమస్యలు దేవుని నీతి ప్రమాణములు మరియు న్యాయమని చెప్పడం, నిర్దోషి అని ( విడుదలచేయుట) మధ్య వేరుచేయుటలో ఆరంభమైనది.- |
| ఈరోజు<br><br> | ఈ రోజు నీతికి సంబంధించిన న్యాయము సంపూర్ణముగా తృణీకరించబడింది. దీని బదులు ఆధునిక చట్టం అనబడే స్వంత నిర్ణయాను సారముగా నుండే న్యాయమును వెంటాడుచున్నారు. |

ఈనాటి లోకములో ఒక వ్యక్తి తప్పు చేసినప్పటికిని నిర్దోషిగా ( ప్రకటింపబడితే ఆశ్చర్యపోనక్కర్లేదు. ప్రాతభాషలో) నీతిమంతుడుగాక పోయినను అతడు నీతిని చేసినాడు అని వుంది.

## అన్వయించుట :

సంఘములోని సమస్య యిల్లు కనుగొనిన దేవుని ప్రజలు వారు చేయుట లేక ఎదో ఒక తీర్పుతీర్పు కారణము నుండి దేవుని వాక్యమును వేరు చేయుటకు ఇష్టపడుట మనము అధికంగా కనుగొంటున్నాము. వారు అనాలోచనగా దేవుని నుండి తమ్మును తాము వేరుపరుచుకుంటున్నారు. దేవుని స్థాయికి మనము తిరిగి చేరుకోవాలి. మనము ఈరోజుల్లో న్యాయానికి పునాదిగా నుండేటి వ్యక్తిగత ప్రాముఖ్యతలకు అవకాశమిచ్చే బంధు ప్రీతిని మనము ప్రక్కనపెట్టాలి. నిజానికి దేవుని ప్రాముఖ్యతలే ప్రత్యేకతలను సంతరింపజేస్తాయి..

# మంచివారి సంగతేంటి? వారు పరలోకమునకు వెళతారా?

తరచు మనము మంచి "ప్రవర్తన"తో నీతిని గలిబిలి చేస్తున్నాము. ప్రజల ప్రవర్తనల వైపుచూచి, ఒక వ్యక్తిని మరొక వ్యక్తితో సరిపోల్చుచున్నందుచేత ఇది జరుగుతుంది.

ధర్మ రీత్య క్రైస్తవునికంటే క్రైస్తవేతరుని ప్రవర్తన మంచిగా కనబడునపుడు మనం చాలా తికమక పడుతుంటాము. ఇది "అవమానము" నీతి ఏ విధముచేతనైననూ మనిషితో మనిషిని పోల్చుటకాక, మనిషిని దేవునితో పోల్చుటగా వుంది. ఇది మాత్రమే కాదు. దేవుడు బాహ్యస్థితిని మాత్రమేగాక అంతరంగమందును, హృదయములోని ఇతర విషయాలు మరియు జీవితములను చూచును.



తిన్నని గీత దేవుని నీతిగలమార్గమును సూచించును. వంకర టింకర వరుస క్రైస్తవేతరుని మార్గములను సూచించును. ఏలాగుందో గమనించండి. గీత తిన్నని వరుసకు పైగా పోయినపుడు అది మనిషి నీతిమంతుడుగా నున్నట్లుగ కనబడును. ఈ స్థితిలో అతడు అతిశయించి తనను తాను పొగడుకొనును. అయితే నిజానికి అతని జీవితం నీతిగల దేవుని మార్గముతో సంపూర్ణంగా కలవలేదు.



మానవ దృష్టికి సంబంధించి ఈ రెండవ పటంలోనున్న మనిషి మంచివాడే అయితే దేవుడు అతని హృదయమును చూచుచున్నాడు. రక్షింపబడని మానవుడు నీతిని ప్రేమించుచుండం లేదు అని దేవునికి తెలుసు. ఉదాహరణకి కంపెనీ నిజాయితిగల వారికి బహుమతినిస్తుంది గనుక ఉద్యోగులు నిజాయితిగా వుంటారు. పోలీసులు చట్టాన్ని ప్రయోగిస్తారు గనుక ప్రజలు చట్టానికి లోబడతారు. ఇరుగు పొరుగువారు మర్యాదస్తులు గనుక వారు అంగీకరించబడుతారు. లేక అంగీకరించబడుటకు మర్యాదస్తులుగా వుంటారు.

ఆదాము పతనమునకు ముందు మనిషి స్వభావ సిద్ధంగా నీతియందు ఆనందించేవాడు. అతడు దేవుని మార్గములందు ఆనందించేవాడు. ఆదాము పతనం తరువాత మనిషి తన స్వంత మార్గములను కోరుకున్నాడు. కొన్నిసార్లు అతడు దేవుని మార్గములను బట్టియే జీవించగలిగాడు గాని ఇది దేవుడు చెప్పినందుచేతకాదు గాని కొన్ని ఇతర విషయాలైన అనుకూలత, అంగీకారము, ఫలితము మొదలైన ఇతర ఉద్దేశ్యములతో చేస్తున్నాడు.

ఇది వారు ఏమి చూచారో దానిని నమ్మడం కొందరికి కష్టం. వారు సరిగ్గా దీనిని అర్థము చేసుకొనకుండినట్లయితే వారు క్రమముగా గలిబిలి చెంది ఆత్మయ జీవితములందు అతిశయించుదురు. బహుశ వారు రక్షణనే కోల్పోవచ్చు. ఈ క్రింది వచనములు గమనించండి :

ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా "నీతి మంతుడు లేడు, ఒక్కడును లేడు గ్రహించువాడెవడును లేడు. దేవుని వెదకు వాడెవడను లేడు " రోమా 3 : 10-11)

"దేవుడు లేడని బుద్ధి హీనులు తమ హృదయములో అనుకొందురు. వారు చెడిపోయినవారు అసహ్య కార్యము చేయుదురు. మేలు చేయు వాడొకడును లేడు" కీర్తన 14 : 1

"దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు వారు చెడిపోయినవారు అసహ్యకార్యములు చేయుదురు. మేలు చేయు వాడొకడును లేడు" కీర్తన 53 : 1.

కొన్ని సార్లు మనం మన చుట్టూ మంచివారు ఉన్నారని తలుస్తాము. దేవుడు అలాగు చెప్పలేదు. మనకు వారి హృదయాలు అసలు తెలియదు. వారు దేవుని మాదిరిని వుంచుకొనుటలేదు. కొర్నేలియస్ మంచి కార్యములతో నిండుకొనినవాడైననూ, రక్షకుడైన యేసు అవసరమైయుండెను. పరలోకమునకు వెళ్ళగలిగే అంత మంచివారు ఎవరు లేరు. ఇందువలననే దేవుడు రక్షకుడైన యేసుక్రీస్తును మనకు మార్గముల చూపుటకు మాత్రముకాక మనలను రక్షించుటకును పంపెను.

పతనమైన నాటినుండి మనిషి సహజంగా దేవునిని ఆయన మార్గములను ప్రేమించుట లేదు. నీ జీవితం గురించి ఏమిటి? నీ జీవితం దేవుని మాదిరిని ప్రతిభింబించుటకు కోరుతుందా? ఈ నీతి మార్గములను ఏ వుద్దేశ్యముతో నీవు మోసికొని పోవుచున్నావు? ఎందుకు నీవు లేక నీచుట్టునున్నవారు మంచినే చేయుచున్నారు? నీవు మంచి కార్యములను దేవునిని మహిమ పరచుటకే ముఖ్యముగా చేయుచున్నావా?

✣ ✣ ✣

# నీతి యొక్క మూడు విధానములు

కొందరు అడుగవచ్చు "మనం క్రైస్తవులమైనపుడే నీతిమంతులము కాలేదా?" ఇక్కడ మూడు విధములైన "నీతి" స్థాయిలు వున్నవి.

## 1. నీతిమంతులుగా ప్రకటించుట (న్యాయపరంగా)

"న్యాయమైనది" అనే పదము నీతి అనేపదము వలనే ప్రకటించబడినది. క్రైస్తవుడు "కావున" యేసుక్రీస్తునందు విశ్వాసము వలననే నీతిమంతుడుగా ప్రకటించబడుతున్నాడు. అతడు పాపము నుండి నిర్దోషి అని తన మంచి పనులనుబట్టి ప్రకటించబడలేదు. అతడు చాలినన్ని మంచి కార్యములు చేయలేడు. ఎందుచేతనంటే ఇది వరకే అతడు ఓటమి చెందాడు. దానికి బదులుగా క్రీస్తునందు విశ్వాసము వలన అమాయకుడు అని ప్రకటించబడుతున్నాడు. అతని పాపమునకు శిక్ష సిలువ మీద యేసు వలన చెల్లించబడింది. ఇక్కడ ఆత్మీయ పద్ధతి వాడబడింది అదే మనం క్రీస్తు నందున్నవారము.



చైనా గుణ శీలము "నీతిపదం కొరకు పై ఒకదానిమీదొకట రెండు గుణ శీలములుంచబడినవి. పై గుణము (యంగ్) అర్థము "గొర్రె పిల్ల" క్రింది దాని అర్థము (బం) నన్ను, నేను అరెండిని కలిపినపుడు నీతి యేర్పడినది. యేసు క్రీస్తు అనబడిన గొర్రెపిల్ల క్రింద స్వార్థము వుంచినపుడు నీతిని సంపాదించు చున్నాము.

**అన్వయము :** నేను విశ్వాసినైనపుడు తప్పు చేసినట్లు అభివాదము మోపబడితే, నేను వినయంగా వచ్చి ఏ పొరపాటు కార్యమునైన ఒప్పుకోవాలి. అయితే క్రీస్తు యేసు నుండి మాత్రమే నీతి వచ్చునని నేను గుర్తించి దానిని అనుసరించాలి. నేను క్రీస్తు నందున్నాను. క్రీస్తు నాయొక్క నా నీతి. నా ఓటములందు కూడా నేను ఆయన వాడనే.

మనకు నిరీక్షణ లేదు ఈ జీవితములో నీతిని విడిచిపెట్టవలెనని చెప్పడం వలన నాశనము చేయువాడు తన పూర్తి ప్రయత్నము చేయుచున్నాడు. మనము పాపులము. మనము మనలో నిరీక్షణలేని వారమని త్వరగా గుర్తించవలసిన పాపులమైయున్నాము. ఏ విధము చేతనైననూ మీ కొరకు క్రీస్తు చేసిన కార్యమునందు విశ్వాసము ద్వారా మీ తరపున మీరు ప్రకటించుటతో దానిని వెంబడించాలి.

ఈ సత్యమునుబట్టి ఏ విధమైన ప్రాయశ్చితమును మనము కోరు కొననవసరములేదు. (పాప క్షమాపణ పొందుటకు స్వతహాగా విధించుకునే శిక్ష) మన యొక్క మార్పు పొందిన హృదయములుకు, ఒప్పుకోలు వెనువెంటనే వచ్చు క్షమాపణ మనం కలిగియున్నాము. ఏదైతేనేమి మన పాపములకు ఫలితము అక్కడ వుండవచ్చు.

## 2. "నీతి"గా జీవించుట ( పవిత్ర పరచబడుట)

యేసు క్రీస్తు వలన మనం రక్షింపబడినపుడు, మన జీవితంలోని ఉద్దేశ్యమంతయు మార్పుచెందును. మనం దేవునిని ఆయన మార్గములను ప్రేమిస్తాము. ఆయన చెప్పినది మనము చేయ కోరతాము. దీనిర్థము మనము పొరపాటు చేయలేము అని కాదు ఖచితంగా చేయగలము ఏదేమైననూ అనీతిమంతులుగా జీవించకూడదు. నీతికి మన శరీరమును సభ్యులుగా సమర్పించుకొనుటకు మంచి అవకాశము మనం కలిగియున్నాము.

"మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి. అయితే మృతులలో నుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి. మీ అవయవములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి" రోమా 6 : 13

క్రైస్తవుని యొక్క అవసరమైన మొదటి సవాలు మంచి విషయములు అభ్యాసము చేయుట. ఈ విధంగా చేసి హోదాకు తగినట్లుగా మన జీవితము ద్వారా ఆయన అద్భుత ప్రేమను ఇతరులకు చేరునట్లుగా జీవముగల దేవునిని మనము చూడగలము. క్రీస్తు చేసినట్లుగానే దేవునితో మనము ఆయన సహవాసములో నడవగలము. పాపపు ప్రాంతములు బయట పడినపుడు మనం వాటిని ఒప్పుకొని క్షమాపణ కొరకు అడగవలసిన వారమైయున్నాము.

మనము పూర్తిగా నీతిమంతులము కాము. సంపూర్ణ నీతిమంతులుగా నుండుటకు వెదకుచున్నాము. కావున మన వైఖరులు యెల్లప్పుడు వినయముగా ఉండవలసివైయున్నవి. క్రీస్తు లేకుండావుంటే మనం తీర్పు తీర్చబడుదుము.

**అన్వయము :** ప్రభువు నిన్ను ఇప్పుడు మలుపు తిరిగి ఒప్పుకొనమని అడుగుచున్నారు. ప్రాంతమేది? నీ జీవితములో పాపమున్న దిశ చివరిసారిగా ప్రభువు నీకు బయలు పరచిన ప్రాంతమేది? ఎప్పుడు? అది ఒక వేళ చాలాకాలమైతే ఒకని జీవితములో అతిశయం ఖచ్చితంగా ఉంటుంది.

## 3. సంపూర్ణమైన నీతి : - ( మహిమకరమైన)

ఒక దినము క్రీస్తు వచ్చునపుడు మన నూతన స్వభావమునకు సరిపోయె నూతన శరీరము పొందుకుంటాము. అప్పటి నుండి పాపముండుట అసాధ్యము. మరణము పైన మన పాత శరీరము స్థిరముగా ప్రక్కన పెట్టబడి తిరిగి ఎన్నిటికి రాద. పరిపూర్ణులుగా నీతిమంతులుగా మనముందుము, నేను నమ్ముదును. ఇక ఎంత మాత్రం పాపమునకు శోధించబడము.

"1 వచనం చూడండి ఎంత గొప్ప ప్రేమో! తండ్రి మన మీద పెట్టుకున్నాడు! మనము దేవుని పిల్లలమని పిలువబడతాము. ( అలాంటి మనలను) ఈ కారణ,గా లోకము మనలను గ్రహించదు. ఎందుకనగా లోకము ఆయనను ఎరుగదు. 2వచనం ప్రియులారా ఇప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమేమవుదుమో అది యింక ప్రత్యక్షపరచబడ లేదు. కాని ఆయన ప్రత్యక్షమైనపుడు ఆయనను యున్నట్లుగానే ఆయనను చూతము. గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము. 3వచనం ఆయన యందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడై యున్నట్లు తన్ను పవిత్రునిగాచేసి కొనును.

రాబోవుచున్న ఆ నీతి మీద ఎంతవరకు దృష్టి వుంచి యున్నావు? రాబోవుచున్న ఆ హోదా వైపు మనము దృష్టించుచున్నాము. మనము వెంటాడి వాటిని స్వతంతించుకొనవలెను.

# సాక్ష్యములు

దేవుని యొక్క నీతికైన పిలుపుకంటే రాజీపడడము మనలను తక్కువగా చేస్తాయి. నీ జీవితంలో రాజీ అనేది బాధకు ఎంతో కారణమయిందో? దయచేసి అనుభవమును పంచుకొనుము.

**ఆర్థిక విషయాలలో విధేయత మీద రాజీ : -**

నేను ఏ విధమైన అప్పులు కలిగి ఉండకూడదనే ఒప్పుదలకు దేవుడునన్ను తీసుకువచ్చాడు. ఇది చివరకు నాయొక్క అప్పులు తీర్చివేసేటట్లు అదినాకు సాధ్యపడినది. ఏదైతేనేమి తీర్చుటకు ఆలస్యము చేదుననుకొనే తప్పుడు నిర్ణయము తీసుకున్నాను. రెండు కారణములు : సరియైన నిర్ణయము తీసుకొనుట నుండి మరియు మన ప్రభువైన దేవుని యందు నా అపనమ్మకము బయట పడినది.

1. ఒక మంచి పెట్టుబడి పెట్టే పరిస్థితి అప్పుతీర్చే విలువకంటే చాలా వడ్డీ నిచ్చేదిగా తనను తాను కనబరచుకొంది. అపరాధ రుసుము లేకుండానే తిరిగి ఇచ్చేదిగా కనబడుతుంది. తరువాత నేను అప్పు తీర్చగలననే కారణంగా కనపడింది.
2. ఉద్యోగ మార్పిడిని బట్టి విధేయతా స్వేచ్ఛలో జీవించుటకంటే డబ్బుయొక్క భద్రతను గట్టిగా ఉంచవలెనని నేను కోరుకొంటిని. చివరలో నాముందున్న భర్య నన్ను ప్రశించింది " నా కన్నులకు నేను తెలివైన వాడిగా కనబడుట లేదా? అని దేవుడు ఆ వచనము తీసికొని నా హృదయ పాపమును ఒప్పించెను. నేను పెట్టుబడి నుండి డబ్బును తీసివేసి మరియు ఇతర ఆస్తులతో కలిపి అప్పును తీర్చివేసితిని.

ఫలితంగా నేను నిరీక్షించుచున్న ఉద్యోగ అవకాశమును పోగొట్టుకొందుననని నేను నమ్ముచున్నాను. అప్పటి నుండి దేవుడు ఆయన అనుకొనని సమయములో, ఆర్థిక పరిస్థితుల సమయాలలో కూడా ఆయన ఎంత నమ్మదగినవాడో చూచి ఆయనను ఆశ్రయించుటకు నాకు తర్ఫీదు నిచ్చుచున్నాడు.

**ఏ విధముగా నీవు రాజీ మనస్సుతో శోధించబడుచున్నావు?**

శోధనలును ఎదుర్కొనుటకు నీవు ఏ విధానములను కనుగొంటివి?

నా జీవితము ద్వారా నేను స్త్రీవైపు శరీరేచ్ఛ కలియుండకుండునట్లు మార్గనమును కనుగొంటిని. అయినను కొందరు అనుకుంటారు శోధనలు పెళ్ళైతే ఆగిపోతాయి అనిగాని అలాకానేకాదు. నా యొక్క భార్య కొరకు నా హృదయమును పరిశుద్ధముగా భద్రపరచుకొనుటకు సాధ్యపరిచే క్రమ శిక్షణలను మనము తొందరగా పట్టుకొనుటకు మనకు అవసరమై యున్నది. కొన్ని సలహాలను ఇవ్వనివ్వండి :

- చిన్న శరీరేచ్ఛను ఫరవాలేదని తలంచవద్దు. చిన్ని శరీరేచ్ఛనుండి మార్పు నొందుట ప్రారంభించుము. నా హృదయమంతయు పరిశుద్ధముగ నుండి కోరుకొనవలయును. అవును, నీవు అనుకొనవచ్చు దేవుని స్థాయి నుండి వేరుగానే వుందునని, కాని దేవుడు నిన్న త్వరగా తన స్థాయిని పట్టుకొనుటకు నీకు సహాయము చేయును. నీకు నీవు ఖచ్చితంగా దాని పట్టుకోవాలి.
- నీ ఆలోచనలను పరీక్షించుకొనుము. నీవు ఏమి తలంచుచున్నావో దానికి శ్రద్ధ వహించుచున్నట్లయితే నీవు ఇది వరకే యుద్ధ రంగములో ఓడి పోయినావు.
- పొరపాటు చేయ ప్రోత్సహించే (మోహమును పుట్టించే ఏలాంటి బొమ్మలను అయినన విడిచిపెట్టుము. నేను ఆదివారము పత్రికను చదివినపుడు తరచూ నేను వార్త పత్రిక యొక్క సగము ముక్కను నా చేతితో కప్పియుంచగా ఇతర భాగమును చదవుదును. లోపలికి వచ్చే మంచి ఆలోచనలను అడ్డగించే వాటి విషయము ముందు జాగ్రత్తగా ఉండండి.
- అంతరంగంలో జ్ఞానంను ఎక్కువగా గ్రహించిన కొలది అంత అధికంగా నీవు శ్రమపడగలవు ( శ్రమ నెదుర్కోగలవు)
- అనాగరికంగా వస్త్రములు ధరించుకొనిన స్త్రీలు ఉన్నదగ్గరకు వెళ్లవద్దు. ఈత కొలనులు మరియు సముద్ర తీరములు నిన్ను బోనులో పెట్టుటకు దుష్టుడైన వాడి ఎరగా ఆ స్థలములు ఉండగలవు.
- శోధన దానంతట అదే పాపము కాదు (గుర్తుంచుకోండి) మీరు ఒక సెకను తమాయించుకొని మీ ఆలోచనలను సరిచేసి అన్యమైన సలహాలను తృణీకరించండి. మీ మనస్సులో వశపరచుకొనుటకు లోపలికి చొచ్చుకునిపోయి క్షిపణి వలె కొట్టుటకు సిద్ధముగా ఉంటే బైబిలు వచనములాటి మంచి ఆలోచన అవసరము.
- మా యింటిలో అంతరంగంలో మచ్చను తెచ్చే బొమ్మలను దాచుటలోగాని, లేక బయటకు పారవేయుటకుగాని నాభార్య సహాయమును నేను కలిగియున్నాను.
- నిత్య నియములుగా సినిమాలు మరియు దూరదర్శన్‌లు చూడకుము. మేము నిర్ణీతమైన వీడియోలు కలిగియున్నాము. అవి అంగీకరించకూడని ప్రకటనలు ఏవి కలిగి వుండవు. ఎన్నడును వాఖ్యానము చేయకుండ ఉండేటటువంటి నవీన ఫ్యాషన్‌లు, సినిమాలు మరియు కార్యక్రమములు మీద మీరు తలంపుంచవలసిన అవసరమున్నది. మీరు వివాహమైన వారైతే మీ కొరకు, మీ భార్యకొరకు దేవుని కొరకు మీ హృదయములో పవిత్రులుగా వుండి గౌరవనీయమైన, ఉన్నతమైన గురిని మీరు కలిగి వుండాలి.
- హఠాత్తుగా మీ మనస్సులో భయకరమైన శరీరేచ్ఛ ఆలోచనలు వచ్చినట్లయితే దుష్టుడైనవాడు ఆలోచనను మీలోనికి పెట్టుచున్నాడని గ్రహించాలి. నీవు దానిని వెంబడించనక్కర్లేదు. దానిని తృణీకరించండి. క్రీస్తు రక్తము ద్వారా కాపుదల కొరకు దేవునికి మొఱ్ఱపెట్టండి. ఫిలిప్పీ 4 : 8-9 వంటి కొన్ని వచనములు ఉద్దేశ్యపూర్వకంగా వాడండి.